విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 7, జనవరి 2025

పేదల పక్షపాతి విశాలాంధ్ర

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: విశాలాంధ్ర క్యాలెండరును న్యాయవాదులు ఆవిష్కరించి పేదల కోసం నిరంతరం పోరాటం చేసిన పత్రిక విశాలాంధ్ర నేనని కొనియాడారు. మంగళవారం బార్ కౌన్సిల్ కార్యాలయం లో విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, స్వాతంత్రం రాని మునుపు నుంచి విశాలాంధ్ర ప్రజల ముందు ఉందని, ప్రజల కోసం ప్రజల పక్షాన అక్షర రూపంలో పోరాడి న్యాయం చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సంపత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరి, తిమ్మగానపల్లి ఎర్రిస్వామి, బోయలపల్లి, రామాంజనేయులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు

మహిళ దారుణ హత్య

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: నగరంలోని హరి కిరణ్ దాబా సమీపంలో సావిత్రి(55) గుర్తుతెలియని వ్యక్తులు గొంతు కోసి దారుణంగా సోమవారం హత్య చేశారు. సావిత్రి కుమారులు విదేశాల్లో ఉంటున్నారు . తను ఒంటరిగా జీవిస్తోంది. ఎవరితో ఎలాంటి విభేదాలు లేవు. తన నివాసంలో ఉన్న వంట గదిలో వంట చేసుకుంటూ ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు వంట గదిలోకి చొరబడి ఆమె గొంతు కోసి హత్య చేశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. బంధువులు ఈ హత్యను గుర్తించి నాలుగవ పట్టణ పోలీసులకు సమాచారం చేరవేశారు. రంగంలోకి దిగిన పోలీసులు హత్యకు దారి తీసిన కారణాలపై ఆరా తీస్తున్నారు.

కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు వాయిదా

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : జిల్లాలో జరుగుతున్న పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు వాయిదా పడ్డాయి. వైకుంఠ ఏకాదశి, లా అండ్ ఆర్డర్ సమస్యల వల్ల వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ప్రకటించినట్లు ఎస్పీ జగదీష్ తెలిపారు. జనవరి 8 నుంచి జరగాల్సిన పరీక్షలు జనవరి 17 నుంచి ప్రారంభమై 21వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈనెల 16వ తేదీన జరగాల్సిన పీఎంటి, పీఈటీ పరీక్షలు యధావిధిగానే జరుగుతాయన్నారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి ఆయా తేదీల్లో జరిగే పరీక్షల్లో పాల్గొనాలని సూచించారు.

న్యాయవాది మృతిపై సీబీఐ విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : కళ్యాణదుర్గం బారాసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది బీ.వీ.శేషాద్రి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంగళ వారం కోర్ట్ ఆవరణ నుంచి పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యాయవాది మృతికి కారకులైన సీఐని తక్షణమే సస్పెండ్ చేయాలని, న్యాయవ్యవస్తకే న్యాయం జరిగే పరిస్థితి లేకుండా పోలీసులు వ్యవహరించడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో వైసీపీ లీగల్ అడ్వైజర్ రామాంజనేయులు, తిమ్మగానపల్లి ఎర్రిస్వామి, బోయలపల్లి రామాంజనేయులు, బంగిరవి, మన్సూర్, సంపత్ కుమార్, సంజీవప్ప, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-బొమ్మనహళ్ : విజయవాడలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మంజునాథ్ గౌడ్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు హి రే హాల్ మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంతో నమ్మకం ఉంచి రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిందని బాధ్యతగా పనిచేసి కురుబ సామాజిక వర్గాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. డైరెక్టర్‌గా మంజునాథ్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం కాలువ శ్రీనివాసులు టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలలతో సత్కరించారు.

మృతదేహం వెలికితీత

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: బుక్కరాయసముద్రం మండల పరిధిలోని వడియం పేట గ్రామం వద్ద ఉన్న బావిలో పడి వెంకటేష్ అనే అతను మృతి చెందారు. సమాచారం అందుకున్న బుక్కరాయసముద్రం పోలీసులు సోమవారం ఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్, పంపుసెట్ల సహాయంతో నీటిని బయటకు తోడారు. స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బావిలో నుంచి వెలికి చేశారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.

10న వాహనాల వేలం

విశాలాంధ్ర-కణేకల్లు: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వివిధ కేసులలో పట్టిబడిన వాహనాలను బహిరంగ వేలం వేయనున్నట్లు సోమవారం సీఐ కనేకల్ ఆర్,ఉమాబాయి తెలిపారు. ఆసక్తి గలవారు 10వ తేదీ ఉదయం 9 గంటలకు కనేకల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్‌స్టేషన్‌లో రూ.2 వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సర్వే నెం.100, ఓడులపల్లి గ్రామం, తలుపుల మండలం, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వద్ద గల **M/s వీట మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్** (పూర్వ శ్రీ కె. రవిశంకర్) చే విస్తీర్ణం 40.313 హెక్టార్లలో క్వార్ట్జ్ మైనను అభివృద్ధి చేయబడుచున్నది. రాష్ట్ర ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అథారిటి (SEIAA EC) ఆర్డర్ నెం.SEIAA/AP/ANT/MIN/09/2017/210.06 తేది 19.04.2023చే పర్యావరణ క్లియరెన్స్ ఇవ్వబడినది. సదరు పర్యావరణ క్లియరెన్స్ కాపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాలుష్య నియంత్రణ సంస్థలో లభించును.

సం/- M/s వీట మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్

అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు దేవప్రసాద్ మృతి

- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీనియర్ జర్నలిస్టులు, పలు పార్టీ నాయకులు



విశాలాంధ్ర అనంతపురం బ్యూరో : అనంతపురం జిల్లా తొలి తరం మీడియా జర్నలిస్టు, జర్నలిజానికి జీవితాన్ని అంకితం చేసిన దేవప్రసాద్(69) మరణం తీరని లోటు అని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దేవప్రసాద్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాజం నికార్సైన జర్నలిస్టును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పలు మీడియా సంస్థల్లో 30 ఏళ్ళు జర్నలిస్టుగా ఆయన పని చేశారని తెలిపారు. ఆయన మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని... ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్నీ ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

అనారోగ్యంతో దేవప్రసాద్ మృతి

అనంతపురం నగరంలో దాదాపు 30 సంవత్సరాలుగా మీడియా సేవలో నిమగ్నమైన ప్రముఖ పాత్రికేయులు నందినేని దేవప్రసాద్ సోమవారం శివైక్యం చెందారు. 1995లో సిటీ కేబుల్ పాత్రికేయునిగా వృత్తిలోకి వచ్చిన ఆయన, 1996 నుండి తేజ టీవీ, జెమినీలో విలేకరిగా 20 ఏళ్ల పాటు పనిచేశారు. అవివాహితుడైన ఆయనకు సమీప బంధువులు ఎవరూ లేకపోవడంతో సీనియర్ పాత్రికేయులు చంద్రశేఖర్ రెడ్డి, చల్లా నాయుడు, సుధాకర్, జంబుల్ రమేష్ రెడ్డి, డేవిడ్ ప్రసాద్‌ను కుటుంబ సభ్యుడి లాగా పరిగణించి అన్ని రకాల సహాయ సహకారా లను అందించి సేవ చేశారు. దేవ ప్రసాద్ మృతి పట్ల అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీశ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి, సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి సి.జాఫర్,సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ప్రముఖ న్యాయవాది జె.నారాయణ స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు గద్దం సుబ్రహ్మణ్యం, సీనియర్ పాత్రికేయులు విశ్వేశ్వరరావు, తలారి రామాంజనేయులు, కంప రామకృష్ణ, సి.విశ్వనాథ్, ఆజాద్, తలారి రామాంజనేయులు, పయ్యావుల ప్రవీణ్, పి.సాయి నాథ్, అర్.బోగేశ్వరెడ్డి.డి.రాజగోపాల్ సనప రామకృష్ణ,షేక్ బికారి, దాస్, గుత్త హరి, కాలవ రమణ, నాగేంద్ర నాథ్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి కె.పి.కుమార్, చౌడప్ప, మంజునాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మీకోసం కార్యక్రమానికి ఆర్జీతో వెళ్లిన మడకశిర ఎమ్మెల్యే

- మా స్వగ్రామం అలంకరాయునిపేటలో సమస్యలు పరిష్కరించండి
- శింగనమల ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు ఎస్.రాజు విన్నపం

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీకోసం(స్పందన) కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఓ సామాన్యుడిలా వినతిపత్రం తీసుకెళ్లి తన స్వగ్రామం అలంకరాయునిపేటలో సమస్యలను పరిష్కరించాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, కలెక్టర్ వినోద్‌కుమార్, ఇతర అధికారులకు అందించారు. అలంకరాయుని పేటలో అంతర్గత రోడ్లు, మురుగు కాలువ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలంకరాయునిపేట నుండి సలకం చెరువు వెళ్లేందుకు మధ్యలో వంక ప్రమాదకరంగా ఉండడంతో విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందిగా మారిందని, వంకపై కల్వర్టు నిర్మించాలని కోరారు. గ్రామంలో బస్సు షెల్టర్ నిర్మించాలని, ఉపాధి హామీ పథకం కింద ఉద్యాన పార్కు ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని విన్నవించారు. స్వయంగా ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు తమ సొంత గ్రామం కోసం సామాన్యుడిలా అర్జీ తీసుకొచ్చి, సమస్యలను వివరించడం పట్ల గ్రామస్తులు, శింగనమల ఎమ్మెల్యే శావణిశ్రీ మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుని పొగడ్తలతో ముంచెత్తారు. సొంత గ్రామాభివృద్ధి కోసం ఎమ్మెల్యే అనే విషయాన్ని ప్రక్కనపెట్టి ఒక గ్రామస్తుడిలా గ్రీవెన్స్‌కు రావడం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ కొనియాడారు. అలంకరాయునిపేట గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్, ఎమ్మెల్యే శ్రావణిశ్రీ హామీ ఇచ్చారు.

జిల్లాలో, రాష్ట్రంలో హెచ్ఎంపివి కేసులు లేవు

వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరమేమీ లేదు : డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-అనంతపురం : చైనాలో గుర్తించిన మరో కొత్త వైరస్ హెచ్ఎంపివి (హ్యూమన్ మెటా న్యూమో వైరస్) కేసులు జిల్లాలోను, రాష్ట్రంలో ఎక్కడా లేవని జిల్లా వైద్య, ఆరోగ్యఅధికారి డాక్టర్ ఈబి దేవి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ వైరస్ కారణంగా ప్రజలెవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. న్యూమో విరిలే కుటుంబానికి చెందిన ఈ వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుందని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా వుంటుందన్నారు. వైరస్ సోకిన వారి దగ్గు, తుమ్ముల వల్ల వెలువడే తుంపర్ల ద్వారా, వారితో సన్నిహితంగా మెలగటం, కరచాలనం, స్పర్శ వంటి చర్యల ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందని ఆమె వివరించారు. పాత్రలపై వైరస్ ఉన్నట్లయితే, తాకిన తరువాత అదే చేతితో నోరు, ముక్కు, కళ్లను తాకటం ద్వారా మన శరీరంలోకి ఈ వైరస్ వ్యాపిస్తుందని నిపుణులు నిర్ధారించినట్లు ఆమె పేర్కొన్నారు. వైరస్ సోకిన తరువాత వ్యాధి లక్షణాలు 3 నుండి 10 రోజులలోగా బయటపడతాయన్నారు. హెచ్ఎంపివి సోకిన వారికి సాధారణ జలుబు (ఫ్లూ) లాంటి లక్షణాలు వుంటాయన్నారు. దగ్గు, ముక్కు దిబ్బెడ, ముక్కు కారడం, గొంతు నొప్పి, శ్వాస సంబంధిత సమస్యలు కూడా కన్పిస్తాయని ఆమె తెలిపారు. కొన్నిసార్లు న్యూమోనియా, బ్రాంకైటిస్ (ఆస్తమా) వంటి శ్వాసకోశ సమస్యలకు కూడా ఇది దారి తీస్తుందన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిలో ఈ వైరస్ తీవ్ర అనారోగ్యాన్ని కలిగిస్తుందన్నారు. వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి కోవిడ్ సమయంలో పాటించిన తరహాలోనే జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. 20 సెకన్ల పాటు సబ్బు నీటితో తరచూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినపుడు, తుమ్మినపుడు, నోటిని, ముక్కుని చేతిరుమాలుతో అడ్డు పెట్టుకోవాలన్నారు. రద్దీగా వుండే ప్రదేశాలకు దూరంగా వుండటం, వాడిన వస్తువులను ఇతరులతో పంచుకోకుండా వుండటం వంటి చర్యలతో పాటు తగినంత పౌష్టికాహారం, మంచినీరు తీసుకోవాలని, తగినంత నిద్రపోవాలని సూచించారు. వైరస్ లక్షణాలు కన్పించిన వారు క్వారంటైన్‌లో వుండటం మంచిదని ఆమె తెలిపారు. వైరస్ సోకిన వ్యక్తులు లేదా లక్షణాలు కన్పిస్తున్న వ్యక్తులు ఇతరులతో కరచాలనం చేయరాదని, ఉపయో గించిన టవల్స్, రుమాళ్ల వంటి వాటిని మళ్లీ వాడరాదని, చేతులతో తరచు కళ్లు, ముక్కు, నోటిని తాకరాదని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మివేరయాదని సూచించారు. అదే విధంగా వైరస్ లక్షణాలున్న వ్యక్తులకు సమీపంగా ఇతరులు వుండకూడదన్నారు. వైరస్ సోకినట్లు అనుమానం వున్న వారు వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని, సొంత వైద్య చేసుకోరాదని సూచించారు.

విశాలాంధ్ర దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ....

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో యాడికి సిఐ ఈరన్న సోమవారం విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రిక నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విశాలాంధ్ర 72 వసంతాలు పూర్తి చేసుకున్న పురాతన జాతీయ దినపత్రిక అని, నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలను పొందుతోందని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందని కొనియాడారు, సమాజంలో జరుగుతున్న అవినీతిని, ప్రజా సమస్యలను నిత్యం అధికారుల దృష్టికి తీసుకెలుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్నదని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి శ్రేయస్సు కోసం శ్రమించిందన్నారు, ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర, విలేఖరి మహమ్మద్ ఫారుక్, కానిస్టేబుల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పంచాయతీ స్థలంలో జోరుగా విక్రయాలు ..!

పంచాయతీ అభివృద్ధికి తూట్లు పట్టించుకోని రెవెన్యూ, పంచాయతీ అధికారులు

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : అనంతపురం మండలంలోని కురుగుంట గ్రామాపొలం, చిన్నంపల్లి గ్రామ పంచాయతీలోని సర్వే నెంబర్ 133/3,4లో 8 ఎకరాల విస్తీర్ణంలో స్థలం ఉంది. గత ప్రభుత్వం పేదల గృహనిర్మాణాల కోసం 2007లో ఆ స్థలాన్ని 200 మందికి పైగా 18ఐ30 కొలతల ప్రకారం ఇంటి పట్టాలను పంపిణీ చేసింది. అయితే కేటాయించిన స్థలాల్లో ఇంటి నిర్మాణం చేపట్టలేని వాటిని రద్దు చేస్తూ, మిగిలిన స్థలాలను కలుపుకొని 2018లో ప్రస్తుత రాప్తాడు ఎమ్మెల్యే సమక్షంలో నాడు 120 మందికి పైగా 20ఐ30 కొలతల ప్రకారం ఇంటి పట్టాలను మంజూరు చేశారు. అయితే 2007, 2018వ సంవత్సరంలో రోడ్డు పొడవునా 30సెంట్లకు పైగా దాదాపు 12 ప్లాట్ల స్థలాన్ని నాడు గ్రామ పంచాయితీ అభివృద్ధి కొరకు గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, డివిజినల్ దేవలేప్మెంట్ అధికారి గ్రామపెద్దలతో చర్చలు జరిపి తీర్మాణం చేసి కేటాయించారు. అయితే గత అధికారుల నకిలీ సంతకాలను అడ్డు పెట్టుకొని నేడు ఒక్కొక్క ప్లాటుకు అనుకోని ఉన్న గ్రామ అభివృద్ధి స్థలాన్ని ఆక్రమించి అందులో కమర్షియల్ దుకాణాలను నిర్మించి దాదాపు రూ. 30లక్షల నుంచి రూ.40లక్షల వరకు క్రయవిక్రయాలు జరుపేస్తున్నారు. నాడు తీర్మానంలో భాగంగా వదిలిన 30సెంట్ల ఖాళీస్థలంలో దుకాణాలు నిర్మించి వాటిని నుంచి వచ్చిన ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. సదరు 30సెంట్లకు పక్కన ఉన్న ప్లాట్ల యజమానులు 2018, 2021 సంవత్సరంలో పని చేసిన తహసీల్దార్ సంతకాలను ఫోర్జరీలు చేసి నేడు దర్జాగా పంచాయితీ అభివృద్ధికి కేటాయించిన స్థలాన్ని దుకాణాలుగా మార్చి జోరుగా విక్రయిస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకోక పోవడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అనంత కరువు రైతులను ఆదుకోవాలి

కేంద్ర బృందం అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

విశాలాంధ్ర-శింగనమల : తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్న అనంతపురం రైతాంగాన్ని ఆదు కోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణ స్వామి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిన్నప్పయాదవ్‌లు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే బండారు శ్రావణిలకు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంటల రుణాలను రద్దుచేసి, తక్షణకరువు సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. దశాబ్దాలకాలం నుండి ఖరీఫ్, రబీలో కరువుతో రైతులు అష్టకష్టాలుపడుతున్నారని, 2024 ఖరీఫ్ జూన్‌లో పంటలు సాగు చేయగా పంట కీలక దశలో సెప్టెంబర్‌లో వర్షాలు రాకపోవడంతో లక్షలాది ఎకరాలలో వేసిన పంటలు అనావృష్టి, చీడపీడలతో పూర్తిగా దెబ్బ తిని లక్షలాది రూపాయల పంట నష్టం జరిగిందని జిల్లాలో 31 మండలాలో పూర్తిగా కరువుతో నష్టపోయరన్నారు, హెచ్ ఎల్సి కెనాల్ అధునీకరణలేకనీరు రాకపోవడంతో ఆయకట్టు కింద వేసిన పంటలు బీళ్ళుగా మారుతున్నాయని తెలిపారు. హంద్రీనీవా నుండి సరిగానీళ్ళు వచ్చే పరిస్థితి లేదన్నారు. జిల్లా అంతటా కరువు వుంటే కేవలం 7 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి మిగతా మండలాలకు అన్యాయం చేశారని అన్నారు. వెంటనే ఆహార పంటలకు ఎకరాకు 25 వేలు, అగ్రికల్చర్ పంటలకు ఎకరాకు 50 వేలు,హార్టికల్చర్ పంటలకు ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉపాధి పనులు వేంటనే ప్రారంబించాలని, శింగనమల చెరువుకి నీటిని వదలాలన్నారు. శింగనమల రంగరాయ చెరువుల నుండి గతంలో లక్షలు వెచ్చించి సలకంచెరువు చెరువుకు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేశారు.. ఇప్పుడు కంపచెట్లతో కాలవశిథిలమై సలకం చెరువు చెరువుకు నీరు వచ్చే పరిస్థితి లేదని, ఫీడర్ ఛానల్‌ను పునరుద్ధరించాలని కోరారు. చేనేతకార్మికులకు రుణాలు మాఫీ చేసి తిరిగి కొత్తఋణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమములో రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు మధు యాదవ్, నేత కార్మిక సంఘంమండల కార్యదర్శి చేనేత మధు, సిపిఐనాయకులు నారప్ప,రైతుసంఘం మండల అధ్యక్షులు బయన్న సిపిఐ నాయకులు బండి వెంకటరాముడు, శ్రీనివాసులు, చెన్నప్ప, తాతయ్య, రామాంజనేయులు, ఆదెన్న, సుంకన్న, చికెన్ భాష, ఆదినారాయణ, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ

విశాలాంధ్ర-శెట్టూరు : విశాలాంధ్ర జాతీయ దిన పత్రికను సోమవారం మాజీ ఎంపీ డా.తలారి రంగయ్య తన క్యాంప్ ఆఫీస్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 72 వసంతాలు పూర్తి చేసుకున్న పురాతన జాతీయ దినపత్రిక అని, నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నదని కొనియాడారు, కార్మిక కర్షకుల పక్షాన అనునిత్యం పాటుతుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి శ్రేయస్సు కోసం శ్రమించిందన్నారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, నారాయణపురం వెంకటేశులు, వైసీపీ డాక్టర్ల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య, కౌన్సిలర్ లక్ష్మన్న, ఎమ్మెస్ రాయుడు పాల్గొన్నారు

పీఏబీఆర్ కుడికాలువ ద్వారా అన్ని చెరువులకు నీరు అందాలి

ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: పీఏబీఆర్ కుడికాలువ కింద ఉన్న అన్ని చెరువులకు నీరు సరఫరా చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. సోమవారం రాప్తాడు మండలం గొల్లపల్లి వద్ద కాలువలో వెళ్తున్న నీటిని పరిశీలించారు. ధర్మవరం నియోజకవర్గంలో చివరి చెరువు నుంచి నీరు అందిస్తున్న నేపథ్యంలో నీటి వేగం తగ్గిందని పలువురు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఈ ఏడాది సమృద్ధిగా నీరు ఉన్నందున అన్ని చెరువులకు నీరు అందాల్సిందేనని అధికారులకు తెలిపారు. ఇప్పటికే రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని నిర్దేశిత చెరువులు అన్నింటికీ నీరు అందించాలని తీసుకున్న విషయం గురించి ప్రస్తావించారు. ప్రస్తుతం తాడిమర్రి మండలంలోని చివరి చెరువు నుంచి నీరు అందిస్తున్నారని, ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులకు వెళ్లే నీటి ప్రవాహం తగ్గితే ఇంక రాప్తాడు నియోజకవర్గంలో నిర్దేశిత చెరువులన్నిటికి నీరు ఎలా అందిస్తారన్నారు. నీటి ప్రవాహం తగ్గిందని.. కేటాయింపులు ఉన్నా కూడా ఎందుకు ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. అనుకున్న ప్రకారం అన్ని చెరువులకు మీరు అందించాల్సిందేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ, కన్వీనర్ పంపు కొండప్ప, మరూరు కదిరప్ప, కోట్లో ఆంజనేయులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సిసి రోడ్డును పరిశీలించిన పిఆర్‌డిఈ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: ఓబులాపురం గ్రామంలో సోమవారం సిసి రోడ్డు పనులను పిఆర్‌డిఈ సుధాకర్ నాయక్ తనిఖీ చేశారు. కాంట్రాక్ట్ దారులకు ఇసుక సిమెంట్ సక్రమంగా వేయాలని ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా సిసి రోడ్ల నిర్మాణ పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే మహేష్, విద్యా కమిటీ చైర్మన్ శివప్ప, కోటి బసవరాజ్ , వాన్నూర్ స్వామి, తిప్పయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

డా.పతికి రమేష్ నారాయణకు శరత్ సాహితీ కళాస్రవంతి సాహితీ పురస్కారం

విశాలాంధ్ర-అనంతపురం: నగరానికి చెందిన ప్రముఖ రచయిత, అనువాదకులు, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణకు కరీంనగర్ లోని శరత్ సాహితీ స్రవంతి రజతోత్సవ విశిష్ట పురస్కారం లభించింది. డాక్టర్ పతికి రమేష్ నారాయణ అనువదించిన "అవ్వ" కావ్యానికి ఆంగ్ల అనువాదం "ది మదర్" పుస్తకానికి ఈ అవార్డు లభించింది. కరీంనగర్ లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలిదండ్ల నిత్యానంద రావు, కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య భట్టు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో రమేష్ నారాయణ అనువాదాల గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రత్యేకంగా అభినందనలు తెలిపి ఈ అవార్డుకు ఆయన ఆంగ్లానువాదం చేసిన "ది మదర్" ప్రాసస్త్యాన్ని కొనియాడారు. కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, యూనివర్శిటీల విభాగం రాష్ట్ర కన్వీనర్ డా.బత్తల అశోక్‌కుమార్, ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత సుంకర రమేష్ హర్షం వ్యక్తంచేశారు.

వెనుకబడిన కులాలకు సహకారం అందించండి..

విశాలాంధ్ర-తాడిపత్రి: తమ నియోజకవర్గంలోని వెనుకబడిన కులాలకు సహకారం అందించాలని తాడిపత్రి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కదిరి శ్రీకాంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితను కోరారు. సోమవారం మంగళగిరిలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి నివాసంలో కదిరి శ్రీకాంత్ రెడ్డి సవితాను మర్యాదపూర్వకంగా కలసి మాట్లాడారు. అనంతరం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతోమంది వెనుకబడిన తరగతులు వారు, ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నారని, గురుకులం పాఠశాల గాని, రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకే ఈశ్వరయ్య, పెద్దవడుగూరు మండల కన్వీనర్ షేక్ దూద్ వలి, జనసేన నాయకులు రమేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-గుత్తి : పట్టణం ఆర్అండ్‌బి అతిథి గృహం ప్రాంగణంలో గల అన్న క్యాంటీన్‌లో సోమవారం మధ్యాహ్నం మున్సిపల్ కమీషనర్ జబ్బర్ మియా స్వయన భోజనం వడ్డించారు. ముందుగా అన్నా క్యాంటీన్ పరిసరాలను పరిశీలించారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.అనంతరం అన్న క్యాంటీన్లో గల భోజనాన్ని పరిశీలించి ప్రజలకు వడ్డించారు. భోజనం రుచికరంగా ఉందని కితాబు ఇచ్చారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బొందలవాడ గ్రామాన్ని దత్తత తీసుకున్న ఆలం వెంకట నరస నాయుడు

విశాలాంధ్ర-నార్పల : మండల పరిధిలోని బొందలవాడ గ్రామాన్ని ఆలం వెంకటనర సానాయుడు దత్తత తీసుకున్నాడు. సోమవారం గ్రామంలో గ్రామసభ నిర్వహించగా ముఖ్య అతిథులుగా డీపీఆర్సీ కోఆర్డినేటర్ సౌజన్యాకుమారి, ఈ ఓ ఆర్ డి శైలజరాణి, మాధవిలత హాజరయ్యారు. 2025-26 సంవత్సరానికి సుస్థిరాభివృద్ధి బొందలవాడ గ్రామపంచాయతీని స్వచ్ఛ గ్రామ పంచాయతీగా గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామ సభకు విచ్చేసిన వందలాది గ్రామ ప్రజలు గ్రామాన్ని అభివృద్ధి నడిపిస్తామని సంకల్పం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అలం వెంకటనరసా నాయుడు బొందలవాడ గ్రామపంచాయతీని స్వచ్ఛ గ్రామ పంచాయతీగా చేయడానికి తాను ఈ గ్రామాన్ని దత్తత తీసుకుంటానని తెలియజేశారు. స్వచ్ఛతకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తానన్నారు. ఇందుకోసం తన సొంత నిధులతో గ్రామంలోని ప్రతి ఇంటికి రెండు చెత్తబుట్టలు సరఫరా చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధి కోసమే కాక గ్రామ ప్రజల అభివృద్ధి, ఆరోగ్యం గురించి తెలుసుకొనే నాయకుడు దొరకడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, వీఆర్వో దాదాపీర్, సచివాలయ సిబ్బంది, అనిత 23వ సాగు నీటి సంఘం అధ్యక్షుడు విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 7, జనవరి 2025

కుష్టు వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేద్దాం

కలెక్టర్ టిఎస్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి : కుష్టు వ్యాధి నివారణకు అధికారులందరూ సమిష్టిగా కృషి చేసి ఆ వ్యాధిని నిర్మూలిద్దామని కలెక్టర్ టిఎస్ చేతన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి నివారణ గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాధి నిర్ధారణపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 2 వరకు వైద్య సిబ్బంది కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే నిర్వహించాలన్నారు. స్పర్శ లేని మచ్చలు రాగి రంగు మచ్చలు పొడలు, చర్మంపై బూడిద పేలు తదితర లక్షణాలు ఉంటే పరీక్షలు చేయించుకోవాని గ్రామస్తులకు సూచించాలన్నారు. ఆ లక్షణాలు గల వ్యక్తులు ఆరు నుంచి రెండు నెలలపాటు తగిన మందులు వాడితే వ్యాధి నయం అవుతుందన్నారు. కార్యక్రమంలో జేసి అభిషేక్ కుమార్, డి ఎం హెచ్ వో ఫిరోజ్ బేగం, డాక్టర్ జి. తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ప్రజల నుంచి అందే వినతుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ చేతన్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ ప్రజల నుంచి 215 అర్జీలను స్వీకరించారు. అంతకుముందు కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించి ఆ సమస్య పరిష్కారం అయిన తరువాతనే అర్జీలకు ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. తప్పుడు ఫోన్ నెంబర్ వేసిన సంబంధం లేని సమాధానాలు ఇచ్చిన అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు

తుది ఓటరు జాబితా విడుదల

విశాలాంధ్ర-పెనుకొండ : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జనవరి 6వ తేదీన సోమవారం, పెనుకొండ నియోజక వర్గం తుది ఓటరు జాబితా -2025 విడుదల చేసినట్లు ఓటరు నమోదు అధికారి 158-పెనుకొండ నియోజక వర్గం, రెవిన్యూ డివిజనల్ అధికారి ఆనందకుమార్ తెలిపారు. ఆనందకుమార్, మాట్లాడుతూ పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో తుది ఓటరు జాబితా-2025 నందు పెనుకొండ నియోజక వర్గంలో మొత్తం పురుషులు 1,18,162 ఓటర్లు, స్త్రీలు 1,18,345 ఓటర్లు, థర్డ్ జెండర్ 04 ఓటర్లు, నియోజకవర్గం మొత్తం ఓటర్లుగా 2,36,511 నమోదు అయ్యాయని తెలిపారు.

ఖాళీ బిందెలతో నీటి కోసం మహిళల ఆందోళన

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని రత్నగిరి ఇందిరమ్మ కాలనీ పైభాగంలో గత వారం రోజులుగా మంచినీరు రావడంలేదని సోమవారం ఆ కాలనీ మహిళలు బస్టాండ్ సమీపంలోని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు తమ కాలనీకి వచ్చే బోరుబావి నుండి మట్టి ఇసుక వస్తుందని సర్పంచ్ చినరంగప్పకు అధికారులకు పలుసార్లు తెలియజేసిన పట్టించుకోలేదని వ్యవసాయ బోర్లు,మరియు కోటలోని బావుల్లో నీటిని తెచ్చుకుంటున్నామని పద్మక్క,చంద్రిక,భాగ్యమ్మ రంజిత,లక్ష్మమ్మ,శైలమ్మ జయమ్మ,దానమ్మ,యెమక్క వాపోయారు.తమ కాలోని 320కుటుంబాలు 1700మంది జనాభా ఉన్నారని తెలియజేశారు సంఘటన స్థలానికి పంచాయతీ కార్యదర్శి శైలజ చేరుకొని బోరుబావికి కొత్త పంపును వదిలి మంచినీటిని అందిస్తామని ఆమె ఇవ్వడంతో మహిళలు శాంతించారు అదేవిధంగా సాయంత్రం నాలుగు గంటలకల్లా కొత్త పంపును బోరు బావిలోకి వదిలి కాలనీ ప్రజలకు నీరు అందించారు.

అర్హులైన పేదలకు ఇంటి పట్టాలివ్వాలి

సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి మధు

విశాలాంధ్ర,తాడిమర్రి : మండల కేంద్రంలో సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, రైతుల పొలాల్లో రహదారుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుకు మధు ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కార్యదర్శులు లక్ష్మీనారాయణ దాసు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముసుగు మధు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలం ఇస్తామని వాగ్దానం చేశారని, ఆ ప్రకారంగా పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఇంటి నిర్మాణం కోసం అర్హులైన వారికి రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కోరారు. అదేవిధంగా మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో రైతుల పొలాల్లో రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ పొలాల్లో పంటలు వేయలేక పొలానికి పోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప, తాడిమర్రి మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దాసన్న, మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, చిన్న పెద్దన్న హెూసూర్ అప్ప రాములు, నాగభూషణ సూరి, లక్ష్మీనారాయణ, బత్తలపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సున్నపెద్దన్న, తదితరులు పాల్గొన్నారు

పట్టణంలోని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

▸ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి ▸విద్యుత్ చార్జీలు తగ్గించాలి : సీపీఐ

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని నిరు పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల మంజూరు చేయాలని సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సోమవారం సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్ అలీ, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుడాల గొంది రమణ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి తహసీల్దార్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున నిరసన అనంతరం డిప్యూటీ తాసిల్దార్ ఈశ్వర్ ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సిపిఐ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తం గా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం రూ.5 లక్షలకు పెంచి మంజూరు చేయాలన్నారు. గత తొమ్మిది నెలల కాలం నుండి హిందూపూర్ రోడ్డు వికలాంగుల కాలనీ వెనుక భాగాన సర్వే నెంబర్ 83-4 లో దాదాపు 200మంది పునాదులు నిర్మించుకొని అక్కడే నివాసం చేస్తున్నామని తెలిపారు.ఇల్లు లేని పేదల చేత వ్యక్తిగత అర్జీలు పూర్తి చేసి అన్ని గ్రామ/వార్డు సచివాలయాలలో సమర్పించి, ఆందోళన చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధ, పల్లవి, లక్ష్మీదేవి, అశ్విని గంగాధర్, మంగమ్మ, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

తుది ఓటర్ జాబితా విడుదల

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని ధర్మవరం, ధర్మవరం రూరల్, తాడిమర్రి, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల నియోజకవర్గాల తుది ఓటరు జాబితా-2025ను ఆర్డీఓ మహేష్ విడుదల చేశారు. ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో తుది ఓటరు జాబితాలో మొత్తం పురుషులు 1,22,028 ఓటర్లుగా, స్త్రీలు 1,24,247 ఓటర్లుగా, థర్డ్ జెండర్ 20 ఓటర్లుగా మొత్తం 2,46,295 ఓటర్లుగా నమోదయ్యారని తెలిపారు. ధర్మవరం పట్టణం లో పురుషులు 52,053 ఓటర్లు, స్త్రీలు 53,524 ఓటర్లు, ఇతరులు 14 వెరసి 1,05,591 మంది ఓటర్లు, ధర్మవరం రూరల్ పరిధిలో పురుషులు 17,280 ఓటర్లు, స్త్రీలు 17,395 ఓటర్లు, ఇతరులు ఒక్కరు వెరసి 34,676 మంది ఓటర్లు, తాడిమర్రి మండలంలో పురుషులు 12,857 ఓటర్లు, స్త్రీలు 12,756 ఓటర్లు, ఇతరులు ఒక్కరు మొత్తం 25,614 మంది ఓటర్లు, ముదిగుబ్బ మండలంలో పురుషులు 23,691 ఓటర్లు, స్త్రీలు 24,021 మంది ఓటర్లు, ఇతరులు 1 కలిపి 47,713 మంది, బత్తలపల్లి మండలంలో పురుషులు 16,147 మంది ఓటర్లు, స్త్రీలు 16, 551 మంది ఓటర్లు ఇతరులు మూడు కలిపి 32,701 మంది ఓటర్లు కలరని తెలిపారు. మొత్తం నాలుగు మండలాలలో ఓటర్లు 2, 46,295 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

విశ్రాంత ఉద్యోగులకు ఎస్‌బీఐ బ్యాంక్ విశేష సేవలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని నాలుగు ఎస్బిఐ బ్రాంచ్‌ల్లో పదవీ విరమణ పొందిన వివిధ ప్రభుత్వ ఉద్యోగులందరికీ విశేష సేవలు అందిస్తున్నామని పుట్టపర్తి జిల్లా ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శశిధర్ కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశ్రాంతి ఉద్యోగుల నూతన సంవత్సరపు 2025 డైరీని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తులు అందరూ తమ పెన్షన్ పదిలంగా ఉంచుకోవడానికి ఎస్‌బీఐ వివిధ సేవలను అందిస్తోందని, రుణ సదుపాయం, బ్యాంకు లాకర్లు, వివిధ డిపాజిట్లు, వివిధ బ్యాంకు సమస్యల పరిష్కారానికి మా బ్రాంచ్ మేనేజర్ల సహాయ సహకారాలను అందిస్తున్నామని తెలిపారు. విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చలపతి, కార్యదర్శి నర్సిరెడ్డి ఎస్బిఐ చేస్తున్న సేవలను కొనియాడారు. తప్పక ఎస్బిఐ సేవలను పొందాలని కోరారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్య క్షులు రామయ్య కోశాధికారి సుధాకర్, టౌన్ బ్రాంచ్ మేనే జర్ ఉమామహేశ్వర వర్దన్, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వం ఎడ్యుకేషన్‌లో ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో నిర్వహించిన జిల్లా లెవెల్ విశ్వబ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ వేది మ్యాథ్స్ లో పట్టణానికి చెందిన లయోలా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పి. మధుసూదన్ ప్రథమ బహుమతి, ఏం. భవాని ద్వితీయ బహుమతిని సాధించారని పాఠశాల కరెస్పాండెంట్ శంకర్ నాయుడు తెలిపారు. మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు, విజ్ఞానాన్ని, నాలెడ్జ్ నువ్వు పెంచే అంశాలపై ప్రత్యేక దృష్టిని పెట్టడం జరుగుతుందని తెలిపారు. అబాకస్ విష వెలివేషన్ పోటీల్లో కూడా మా పాఠశాల నుండి కే.రితికా రెడ్డి మూడవ తరగతి ఫస్ట్ ప్రైజ్, అనంతరం పి.మధుసూదన్ 9వ తరగతి, 9వ తరగతి ఎం.భవాని సాధించారని తెలిపారు. ఆ విద్యార్థులను కరెస్పాండెంట్ శంకర నాయుడు తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

పంట నష్టం గురించి కరవు బృందానికి స్పష్టంగా తెలియజేయాలి

విశాలాంధ్ర-కనగానపల్లి: జిల్లాలో నేటి నుంచి కరవు బృందం పర్యటించనున్న నేపథ్యంలో జిల్లాలో పరిస్థితుల గురించి స్పష్టంగా వారికి వివరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు సూచించారు. కనగాన పల్లి మండలం తల్లిమడుగుల సమీపంలో హంద్రీనీవా సాగునీటి ప్రధాన కాలువ పరిధిలో వందల ఎకరాలలో రైతులు సాగుచేసిన వేరుశెనగ పంటను పరిశీలించారు. పంటపైకి బాగా పచ్చగా కనిపించినప్పటికీ లోపల వేరుశెనగ కాయలు లేకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేయగా ఎందుకు ఈ పరిస్థితి ఉందన్నది వ్యవసాయ అధికారులను ఆరా తీశారు. చలి ప్రభావం ఎక్కువగా ఉండటంతో కంది పంటకు మచ్చ తెగుళ్ల వ్యాపించి దిగుబడిపై ప్రభావం చూపుతోందని చెప్పగా ఎమ్మెల్యే సూచనలు అందించాలన్నారు.

జిల్లా ప్రైవేటు పాఠశాలల క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర పుట్టపర్తి: జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థల 2025 నూతన సంవత్సరం క్యాలెండ రును డీఈఓ క్రిష్టప్ప ఆవిష్కరిం చారు. సోమవారం కొత్తచెరువు విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి కృష్టప్ప,ఏడి నాగరాజు చేతుల మీదుగా ఆవిష్కరణగా వించబడింది. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలు మా దృష్టికి తెస్తే తక్షణం పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం నడుచుకొని ప్రభుత్వం అడిగిన సమాచారాన్ని తక్షణమే విద్యాశాఖ కార్యాల యానికి అందించి సహకరించాలని డిఈఓ కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డీఈఓ కిష్టప్ప ఏడి నాగరాజుకు ధన్యవాదాలు తెలుపు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల సిఆర్ఓ కోటిరెడ్డి రవిచంద్రారెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి సాయిగీత, కోశాధికారి పుట్టపర్తి జయచంద్ర నాయుడు, డి సిఈబి మెంబర్ కొత్తచెరువు వేణుగోపాల్, ఉపాధ్యక్షులు సోమందేపల్లి శ్రీమతి వనజవాణి, గౌరవ సభ్యులు నరేంద్ర, ఏడిపిఎస్‌ఏ ఉపాధ్యక్షులు రాఘువేంద్ర పాల్గొన్నారు.

పట్టణ బీసీ సంక్షేమ సంఘం డైరెక్టర్ ఏకగ్రీవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం పట్టణ డైరెక్టర్‌గా సత్యంను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు సోమవారం పట్టణాధ్యక్షుడు బండి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షుడిగా గోకుల రవి, కార్యదర్శిగా జంగ మన్న, సహాయ కార్యదర్శిగా బెల్లం తిరుపాల్, కోశాధికారిగా బీటీ. కొండయ్య డైరెక్టర్లుగా మల్లన్న, పోతులయ్యను ఎన్నుకున్నారు. తదుపరి నాయకులు షీలా నారాయణస్వామి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

దీక్షకు మద్దతు తెలిపిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ గేటు ఎదుట కొన్ని రోజులుగా విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామకు భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరుతూ దీక్ష చేపట్టిన పట్టుచీరల పాలిష్ చేనేత కార్మికుడు నరసింహులుకు టిడిపి నాయకులు తలారి చంద్రమోహన్ ముత్యాలు తారక్ తదితరులు మద్దతు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆరుకు భారతరత్న ఇవ్వాలని, ఈ దీక్షకు తాము పూర్తిగా మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. 17 రోజులుగా చేస్తున్న నరసింహులు దీక్ష కొనసాగుతుండడంతో ప్రతిరోజు ఎంతోమంది మద్దతుదారులు మద్దతు ఇస్తున్నారు. నరసింహులు మాట్లాడుతూ ఎన్‌టీఆర్‌కు భారతరత్న అవార్డు ఇచ్చేంతవరకు నా దీక్షలను నిరంతరం కొనసాగిస్తానని వారు స్పష్టం చేశారు.

ఎస్టీయు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-నంబులపూలకుంట: పదవ తరగతి విద్యార్థుల కోసం ఎస్టియు రూపొందించిన స్టడీ మెటీరియల్ గీర్వాణి స్వచ్ఛంద సంస్థ సహకారంతో సోమవారం నంబుల పూలకుంట, గూటిబైలు, ధనియాని చెరువు ఉన్నత పాఠశాల కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ మెటీరియల్ అన్ని సబ్జెక్టులలో చాప్టర్ వారీగా వెయిటేజ్ ప్రకారం ముఖ్యమైన ప్రశ్నలను పొందుపరుస్తూ నిపుణులతో రూపొందించామని తెలిపారు. విద్యార్థులు ఈ మెటీరియల్ చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్, జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజనేయులు యాదవ్, ప్రధానోపాధ్యాయులు శాంతమ్మ, శిరీష, బోగాతి రెడ్డి, కేజీబీవీ ఎస్ఓ రిహానా, రూపా రాణి, శివయ్య, సందీప్, రహీం, రమణయ్య, చిన్నోడు, స్రవంతి, ప్రసాద్, దివాకర్ పాల్గొన్నారు.

బైక్ ఢీకొని విద్యార్థికి గాయాలు..

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని చోళ సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లోకేష్(14) అనే విద్యార్థిని ద్విచక్రవాహనం ఢీకొంది. సోమవారం సాయంత్రం పాఠశాలను ముగించుకుని ఇంటికి వెళుతు జాతీయ రహదారిలోకి రాగానే ద్విచక్రవాహనంలో వస్తున్న వ్యక్తి విద్యార్థిని ఢీకొంది. తల దవడకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి రహదారి అంబులెన్స్‌లో తీసికెళ్లారు.

ఉషోదయ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-హిందూపురం : విశ్వం ఎడిటెక్ వారి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అబాకస్, వేదిక్ మ్యాథ్స్ జోనల్ స్థాయిలో పోటీ పరీక్షలు నిర్వహించారు. హిందూపురం మండలంలోని పెద్ద గుడ్డం పల్లి ఉషోదయ పాఠశాల, పట్టణంలోని బాలాజీ ఉషోదయ పాఠశాల కరస్పాండెంట్ కే.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులు చరణ్, మైత్రి వేదిక్ మాథ్స్, వాల్యూం వన్, అబాకస్ జూనియర్ లెవెన్ వన్‌లో జోనల్ స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచి రాష్ట్రస్థాయిలో ఎంపికైనారు. కరస్పాండెంట్ ఉపాధ్యాయులు అభినందించారు.

నిరుద్యోగ యువతకు 9న జాబ్‌మేళా

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ, యువకులకు విస్తృత అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో 9వ తేదీ ధర్మవరం సిఎన్బి కళ్యాణ మండపంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి నియోజక ఇన్‌చార్జి హరీష్ బాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలో ఉద్యోగం కోసం ఎవరూ కూడా డబ్బులిచ్చి మోసపోవద్దన్నారు. మీ ప్రతిభను బట్టి కంపెనీలు జాబ్‌లోకి తీసుకుంటాయని తెలిపారు. ఎవరైనా జాబ్ కొరకు డబ్బులు డిమాండ్ చేస్తే 8688466361, 7998256789 కు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ జాబ్ మేళా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో నిర్వహించబడుతోందని తెలిపారు. 90 ప్రముఖ కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొంటు న్నాయని, అద్భుతమైన అవకాశాన్ని ఎవరూ కోల్పోవద్దని సూచించారు.

గోదాదేవి కళ్యాణోత్సవానికి తరలిరండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని లింగ శెట్టి పాలెం లోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 10వ తేదీన వైకుంఠ ఏకాదశితో పాటు 13వ తేదీ సోమవారం నిర్వహిస్తున్న గోదాదేవి కళ్యాణోత్సవానికి భక్తులు తరలిరావాలని అర్చకులు జనార్దన్, సేవాకర్తలు, బజరంగ్ దళ్ సభ్యులు సోమవారం ప్రకటనలో కోరారు. వైకుంఠ ఏకాదశి రోజున అభిషేకం, స్వామివారికి ప్రత్యేక అలంకరణ వైకుంఠ ద్వార పూజా ద్వారా దర్శన, శతనామ పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాదేవి కళ్యాణోత్సవాన్ని దాతల సహకారములతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చదువులో మరింత రాణించాలి

విశాలాంధ్ర-ధర్మవరం : విద్యార్థులు చదువులో అకుంఠిత దీక్షతో మరింతగా రాణిస్తే భవిష్యత్తు బంగారుమయం అవుతుందని చేనేత ప్రముఖుడు, టీడీపీ నాయకుడు సందా రాఘవ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విశ్వం ఎడ్యుకేషన్ సొల్యూషన్ ఆధ్వర్యంలో పలు పాఠశాల విద్యార్థులకు అబాకస్, వేదిక్ మాథ్స్, జోనల్‌స్థాయి పోటీలు నిర్వహించి విజేతలకు సందా రాఘవ ప్రశంసాపత్రాలు జ్ఞాపికలను అందజేశారు. ఆదిత్య పాఠశాల చైర్మన్ కొండన్న, కరస్పాండెంట్ జనార్ధన్ పాల్గొన్నారు.

బాలికల ఉజ్వల భవిష్యత్తే కిశోర వికాసం లక్ష్యం

విశాలాంధ్ర-బుక్కపట్నం: బాల బాలికలలో ఉన్నత విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కిశోర వికాసం లక్ష్యమని కదిరి సిడిపిఓ రాధిక, తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో కిశోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 నుంచి 18 సంవత్సరాల వయసు లోపు విద్య, ఆరోగ్యం, భద్రత, స్వాలంబన మెరుగుపరచడం కిశోర వికాసం లక్ష్యమని తెలిపారు. బాల్య వివాహాలు తగ్గించి వారిని చదువు దిశ గా నడిపించడానికి ప్రతి గ్రామంలో మహిళా పోలీస్ కన్వీనర్‌గా కిశోరి బాలికల కమిటీలను ఏర్పాటుచేసి కిషోర ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే ప్రతి అడుగులో సమష్టి కృషితో చేయూతనివ్వాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కౌసల్య సాయి, ఎంఈఓ గోపాల్ నాయక్,ఈఓఆర్డి అశోక్ కుమార్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయుడు జగదీష్, మహిళా పోలీస్ విజయలక్ష్మి, ఏపీఎం రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లు వెరిఫికేషన్

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రభుత్వ ఆదేశాల మేరకు 15000 పింఛన్ తీసుకుంటున్న వికలాంగులను డిఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ, డాక్టర్ సునీల్, పింఛన్ల వెరిఫికేషన్ టీమ్ మెంబర్లు హర్షద్ అహమ్మద్, ఇర్షద్ సలీం కొత్త చెరువులోనే సచివాలయం ఒకటి, రెండు, మూడులో సోమవారం తనిఖీలు నిర్వహించారు. వీటి పరిధిలో 22 పింఛన్లు ఉండగా వారి ఇళ్ల వద్దకే వెళ్లి వెరిఫికేషన్ నిర్వహించి రిపోర్టును ఆన్లైన్లో పొందుపరిచారు. ఫిబ్రవరి 3వ తేదీ వరకు వెరిఫికేషన్ ఉంటుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బుక్కపట్నం : కృష్ణాపురం గ్రామానికి చెందిన రమణ అనే వ్యక్తి బుక్కపట్నం నుంచి తన స్వగ్రామానికి మోటార్ సైకిల్‌పై వెళుతున్న సమయంలో గూనిపల్లి గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ కృష్ణమూర్తి ఆసుపత్రికి తరలించారు. రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న గుత్తేదారు నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కె.ఎస్.పల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సురేష్ కుటుంబ సభ్యులు గత కొన్ని రోజుల క్రితం తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శించుకుని తిరుగు ప్రయాణంలో మడకశిర మండలం బుల్లసముద్రం గ్రామం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. సోమవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి టీచర్ సుజాతమ్మకు నివాళులర్పించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ మదనకుంటప్ప, మాజీ సర్పంచ్ గిరితిమ్మప్ప పాల్గొన్నారు.

భారీ మొత్తంలో కర్ణాటక మద్యం పట్టివేత

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: ఎస్పీ రత్న, డీఎస్పీ విజయ్ కుమార్, సీఐ నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మహమ్మదాబాద్ క్రాస్‌లో ఎస్సై పోలీసులతో కలసి వాహనాలు తనిఖీ చేస్తుండగా భారీ మొత్తంలో కర్ణాటక మద్యం పట్టుబడినట్లు ఓడిసి ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. కర్ణాటక ప్రాంతం నుండి అక్రమంగా మద్యం తెస్తున్న ఒక సుమో, ఒక కారును స్వాధీనం చేసుకుని, ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు, కర్ణాటక బ్రాండ్లు కలిగిన 25 బాక్సుల్లో 90 ఎంఎల్ విస్కీ కలిగిన 2400 ప్యాకెట్స్, 17 బాక్సుల్లో 90 ఎం.ఎల్ సిల్వర్ కప్ ప్యాకెట్స్ రూపంలో ఉన్న 1632 ప్యాకెట్స్, మరో రెండు బాక్సుల్లో 90 ఎం ఎల్ విస్కి 192 ప్యాకెట్స్, మొత్తం 44 బాక్సుల్లో 90 ఎంఎల్, 4264 టెట్రా ప్యాకెట్స్ పట్టుకున్నట్లు చెప్పారు.

ప్రజా సమస్యల పరిష్కారమే టీడీపీ ధ్యేయం

విశాలాంధ్ర-చిలమత్తూరు: పలగలపల్లి సచివాలయంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ రంగారెడ్డి సోమవారం పలగలపల్లి పంచాయతి పరిధి సచివాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో. పాల్గొన్నారు, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు డి. నరసింహయ్య, వేణు గోపాల్ పాల్గొన్నారు.

బాలికల బంగారు భవితకు కిశోష వికాసం పునాది

విశాలాంధ్ర-అమరాపురం: కిషోరవికాసం కార్యక్రమంలో బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని గుడిబండ ఏరియా సిడిపిఓ శాంతా లక్ష్మీ అన్నారు. ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికారత దిశగా కిషోర్లు వేసే ప్రతి అడుగులో సమిష్టి కృషితో చేయూతనిద్దామని పిలుపునిచ్చారు. అమరాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో కిషోర వికాసం మండల స్థాయి శిక్షకుల శిక్షణ కార్యక్రమానికి ఎంపీడీవో రామారావుతో సహా ఎంఈఓ వెంకటరమణ నాయక్ హాజరయ్యారు. ప్రతి గ్రామంలో బడి బయట ఉన్న 11 నుండి 14 వయస్సు కలిగిన, 15 నుండి 18 వయస్సు కలిగిన వారు కిషోర్ బాల బాలికల సంఘాలను గుర్తించి ఫైవ్ మోడల్స్ పై అవగాహన కల్పిస్తామని సిడిపిఓ తెలిపారు.

ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత అందరిదీ

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ఆడపిల్లల్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ అని ఐసిడిఎస్ సిడిపివో రాధిక పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో కిశోర వికాసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక మాట్లాడుతూ బాల్యవివాహాలు సాంఘిక దురాచారమని, చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం ద్వారా సామాజికంగా ఆరోగ్యపరంగా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో అంజినప్ప, ఈ ఓ ఆర్ డి మాధవరెడ్డి, ఎంఈఓ గోపాల్ నాయక్, సిహెచ్ఓ నాగలక్ష్మి పాల్గొన్నారు.

రాగి పంట సాగుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని రావుడి గ్రామ పంచాయతీలో రాగి పంట సాగు విస్తీర్ణంపై రైతులకు వ్యవసాధికారి శేఖర్ నాయక్ అవగాహన కల్పించారు. రబీ సీజన్లో రాగి పంటను సాగు చేసుకోవాలని, రైతులు పండించిన రాగులను ప్రభుత్వమే క్వింటాలకు రూ.4239లకు కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రాగి పంట సాగుపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు శివకుమార్, ఎంపీఈఓ ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 07, జనవరి 2025

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-నార్పల : మండలంలోని బి. పప్పూరు గురుకుల పాఠశాల విద్యార్థులకు సోమవారం పప్పూరు ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ మహేంద్ర నాథ్ ఆధ్వర్యంలో ఆర్‌బిఎస్‌కే కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసర మైన మందులు అందించారు. అనంతరం మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధులు వాటి వల్ల కలిగే దుష్ఫలితాలు నివారణ మార్గాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల ఎత్తు బరువు పరిశీలించారు. ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ,ఎంపీహెచ్ ఈవోమల్లికార్జున,సూపర్వైజర్శ్రీరాములు పాల్గొన్నారు.

గ్రంధాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని సోమవారం జిల్లా ఆడిట్ అధికారి ఇందిరా ఆకస్మికతనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా గ్రంధాలయం లోని పుస్తకములు, గ్రంధాలయ నిర్వహణ పై పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయం స్థితిగతులపై శాఖగ్రంధాలయా ధికారిని అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జి, కృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలు ప్రమాదాలు అరికట్టండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయంలో మేనేజర్ నాగరాజుకి సిపిఎం పార్టీ,ప్రజల తరఫున పట్టణంలో మూగజీవాల సమస్య తీవ్రంగా ఉంది అని మూగ జీవులు నడిరోడ్డులో సంచరిస్తూ ఎక్కడికక్కడ నిలబడిపోయి అడ్డంగా ఉండడం వలన ప్రజలు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నిన్నటి దినం ద్విచక్ర వాహనం ఆవును ఢీకొని ఒక మహిళ మృతి చెందిన విషయాన్ని తెలియజేస్తూ పశువులు రోడ్లో రాకుండా చూసుకోవాలని యజమానులకు చాటింపు వేయించవలసిందిగా కోరడమైనది. పశువులు రోడ్లపై రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు హరి, బాబావాలి, మహబూబ్బాషా, రాజు రావు, నరసింహ, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ పాల్గొన్నారు.

లేపాక్షి ఇంచార్జ్ ఏపివోగా రవికుమార్

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి మండల ఉపాధి హామీ ఇంచార్జ్ ఎపిఓగా రవికుమార్‌ను నియమించినట్టు ఉత్తర్వులు వెలబడ్డాయి. ఉపాధి హామీలో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే గతంలో ఇక్కడున్న ఏపీవో బదిలీపై వెళ్లడంతో ఇన్చార్జి ఇచ్చినట్టు తెలుస్తుంది. బాధ్యతలు అందుకున్న రవికుమార్ ఈరోజు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలకు పనులు బిల్లుల విషయంలో పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని ఆయన తెలిపారు.

మా సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-లేపాక్షి: బుడగ, బేడ జంగం కులస్థుల సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే చాలా మంది పేదలు కనీస ఇంటి స్థలాలు లేకుండా వృత్తి ధర్మంగా జీవించడం జరుగుతుందని వారికి న్యాయం చేయాలని తహసిల్దార్ సౌజన్యలక్ష్మికి సోమవారం ఉదయం మండలంలోని ఆ సంఘం నాయకులు వినతి పత్రంను బుడగ, బేడ జంగం కులం ఆన్లైన్లో లేక పోవడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఆమెకు వివరించారు. ఎస్సీ వర్గీకరణపై సచివాలయాల్లో ఉంచిన ఎస్సీల పేర్లలో మా కులస్థుల పేర్లు లేకపోవడం సమస్యలను వివరించారు. మా కులాన్ని ఆన్లైన్లో చేర్చే విధంగా చర్యలు తీసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్లాలిని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఈశ్వరప్ప, గంగాధర్. ఆంజనేయులు,రంగనాథ్. బాబు, వేణు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు టీడీపీ సముచిత స్థానం

విశాలాంధ్ర-బుక్కపట్నం: తెలుగుదేశం పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానమని కురవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం విజయవా డలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కురబ కులస్తులను రాజకీయంగా, విద్యా పరంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు పని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన మంత్రి సవితమ్మకు, ఎంపీ పార్థసారథికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఫీవర్ సర్వే తనికి

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని కోన ఉప్పలపాడు గ్రామంలో తాడిపత్రి మలేరియా సబ్ అధికారి శ్రీనివాసులు ఇంటింటికి వెళ్లి సోమవారం ఫీవర్ సర్వే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో డెంగ్యూ, మలేరియా చికెన్ గునియా జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో వెక్టార్ కంట్రోల్ ఐజిన్ ప్రోగ్రామ్ లో దిబ్బలను శుభ్రం చేయాలని తెలియజేశారు అదేవిధంగా గ్రామంలో 104 ప్రోగ్రాం లో వైద్యులు పరమేష్ గ్రామంలో గల గర్భవతులను వైద్యులు పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలిపారు. ఇంటింటి సర్వేలో సి హెచ్ ఓ జుబేదా పిహెచ్ ఎం వెంకటలక్ష్మి, ఆశ కార్యకర్త ఎస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో సుఖసంతోషాలతో ఉండాలి

విశాలాంధ్ర-రామగిరి: భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకుని సుఖసంతోషాలతో ఉండాలని రామగిరి తెలుగు యువత అధ్యక్షుడు లింగా శ్రీధర్ నాయుడును ఎమ్మెల్యే పరిటాల సునీత ఆశీర్వదించారు. పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే సమక్షంలో జరుపుకున్నారు. ఆమె శ్రీధర్ కు కేకు తినిపించారు. పరిటాల శ్రీరామ్ తినిపించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఎంబీఏ, ఎంసీఏ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో నవంబర్, డిశంబర్ నెలలలో నిర్వహించిన పరీక్షలు ఎంబీఏ మూడవ సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్, సప్లిమెంటరీ, నాలుగవ సెమిస్టర్ (ఆర్21) సప్లిమెంటరీ, ఎంసీఏ మూడవ సెమిస్టర్ (ఏ21) రెగ్యులర్ సప్లిమెంటరీ, మూడవ సెమిస్టర్ మరియు నాలుగవ సెమిస్టర్, ఐదవ సెమిస్టర్ (ఆర్17) (ఆర్21) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు,రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి.నాగ ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. ఫలితాల విడుదలలో కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్,అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ ఎం. అంకారావు , డాక్టర్ ఎస్.శ్రీధర్ పాల్గొన్నారు. జెఎన్టియు వెబ్సైట్లో ఫలితాలను తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

మూగజీవాల రోదనలు... కానరాని వైద్యులు

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని జె.కే. పల్లి గ్రామంలో గత వారం రోజులుగా అనేక జెర్సీ ఆవులకు విష జ్వరాలు వివిధ జబ్బులతో తిండి తినకుండా, నీరు తాగకుండా జబ్బుతో బాధపడుతున్నాయని, పాడి ఆవుల రైతులు సంబంధిత వెటర్నీ డాక్టర్ కోసం ఎదురుచూసిన అందుబాటులో లేకపోవడంతో కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి పట్టణం నుండి ప్రైవేట్ డాక్టర్లను బతిమలాడి తమ గ్రామానికి పిలుచుకువచ్చి పశువులకు వైద్యం చేయిస్తున్నామని, ప్రతిరోజు వేలాది రూపాయలు ఖర్చు అవుతున్న పశువులకు మాత్రం జబ్బులు నయం కావడం లేదని, సంబంధిత డాక్టర్ కోసం పశు వైద్యశాలకు వెళ్లిన డాక్టర్ ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో ఆ డాక్టర్ ఎవరన్నది కూడా మాకు తెలియడం లేదని, సిబ్బంది వద్ద డాక్టర్ నెంబర్ తీసుకుని సోమవారం విషయాన్ని ఆయనకు వివరించగా పశువైద్యులు ధనుంజయ్ మా గ్రామానికి వచ్చి జబ్బు పడిన ఆవులను చూసి, మీ ఆవులు అనేక రోజుల నుండి అనారోగ్యంగా ఉన్నాయని, జబ్బు ఎక్కువైందని తెలుసా రే కానీ జబ్బు పడిన ఆవులకు ఏ ఒక్క సూది మందు కానీ, మాత్రలు గాని మా దగ్గర లేవని, కదిరిలో మా ప్రైవేట్ మెడికల్ స్టోర్ ఉంది అక్కడికి రండి నేను అక్కడే ఉంటాను మా ప్రైవేట్ షాపులో మీ ఆవులకు సంబంధించిన మెడిసన్ అన్ని రకాలు తక్కువ ధరకే ఇస్తానని చెప్పడంతో నిరుపేదలైన జెర్సీ రైతులు ఇప్పటికే అప్పుల బాలయ్యమని ప్రభుత్వ డాక్టర్ కు మొరపెట్టుకున్న కనికరం చూపకుండా ప్రభుత్వం అందించిన మందులు లేవని, మా ప్రైవేట్ మెడికల్ స్టోర్లో మందులు తీసుకురండి అని చీటీ రాశి ఇవ్వడంతో స్తోమత లేని మాకు మా ఆవులతో పార్టీ ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన చెందారు. ఇప్పటికైనా జిల్లా అధికారుల స్పందించి మాలాంటి పాడి రైతుల కష్టాలను తీర్చి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పశువైద్యులు, సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించాలని తాసిల్దార్ నీలకంఠారెడ్డి ఎంపీడీవో ఏజీ నటరాజు సిఐ ఇందిరా,తెలిపారు. కొత్త చెరువులోనే ఎంపీడీవో కార్యాలయంలో బాల్య వివాహాలు గృహ హింస పై సచివాలయ మహిళా పోలీసులకు ,అంగన్వాడీ కార్యకర్తలకు ,శిక్షణ తరగతులు సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపల యువతి 21 సంవత్సరాల లోపల యువకులకు, బాల్యవివాహాలు నిర్వహించడం నేరమని అలాంటి వాటికి పాల్పడితే చట్టరీత చర్యలు తీసుకోబడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మహిళలను వేధింపులు అధికమవుతున్నందున వారి ఆత్మహత్యలు పెరుగుతున్నాయన్నారు. అత్తామామల భర్తలు వరకట్న వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు కూడా వీటి పైన అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల పైన చిన్నారులకు వేషధారణలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చలపతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, అంగన్వాడి కార్యకర్తలు, మహిళా కానిస్టేబుల్, పాల్గొన్నారు.

సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం : జిల్లాలో ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద డ్వామా పిడి, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులపై నిత్యం అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. వారం వారం వారికి కేటాయిస్తున్న లక్ష్యాలను ఆ వారంలోపే పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలన్నారు. మెటీరియల్ కాంపోనెంటు 200 కోట్ల రూపాయలకు పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతివారం జరిగే సమీక్షల్లో, ముఖ్యాంశాలపై జిల్లా కలెక్టర్ కు టాకింగ్ పాయింట్స్ అందించాలని, అదేవిధంగా సంబంధిత పనులపై ఇతర జిల్లాలో పురోగతి ఎలా ఉందో కూడా శాఖాధికారులు తెలపాలన్నారు. జిల్లాలో విడపనకల్లు,బికెఎస్, కూడేరు, రాప్తాడు తదితర మండలాలు ఉపాధి హామీ పనుల పురోగతిలో వెనుకబడి ఉన్నాయన్నారు.ఆ మండలాలు వచ్చే వారంలోపు పురోగతి లోకి వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చూసినప్పుడు సిసి రోడ్లు,ఫారంపాండ్స్,రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ లలో ప్రథమ స్థానంలో కొనసాగుతున్నామని, కమ్యూనిటీ సోక్ పిట్స్ లో తృతీయ స్థానంలో ఉన్నామన్నారు. మిగిలిన పనుల్లో సైతం ప్రథమ స్థానానికి వచ్చేలా జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, లక్ష్యాన్ని సాధించే దిశగా క్షేత్ర అధికారులకు దిశా నిర్దేశం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీం భాష, హౌసింగ్ పిడి శైలజ, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి కోట కాల నిర్ణయ పట్టిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుత్తి: రైల్వే డీజిల్ షెడ్ సమావేశంలో సోమవారం గుత్తి కోట సంరక్షణ సమితి 2025 సంవత్సరం క్యాలెండ రు ను సీనియర్ డి. ఎం. ఈ. ప్రమోద్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ సంరక్షణ,సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యేశించి గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ మాట్లాడుతూ గత 7 సంవత్సరాల నుండి క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని ఈ నిరంతర పోరాటంలో రైల్వే అధికారులు సహకారం అందించాలని, గుత్తి రైల్వే స్టేషన్ వద్దగల గౌతమేశ్వర ఆలయ రహదారి కోసం అండర్ వే బ్రిడ్జికి బడ్జెట్ కేటాయించాలని, అలాగే గుత్తి పట్టణంలో మాల్బస్ స్మిత్ హైస్కూల్ లో చెరువుకట్ట వైపు రైల్వే ట్రాక్ వెళ్లుచున్నందున అక్కడ ఒక ప్రొటెక్షన్ వాల్ ఏర్పాటు చేయాలని సీనియర్ డి.ఎం.ఈకి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సంరక్షణ సమితి గౌరవాదక్షుడు వెంకటరామిరెడ్డి, గౌరవ సలహా దారులు సూర్యనారాయణ రెడ్డి, బాబా సాహెబ్, చరిత్ర అధ్యాపకులు రమేష్, విశ్రాంత రైల్వే ఉద్యోగి మరియు సంరక్షణ సమితి సాంస్కృతిక విభాగ కన్వీనర్ జ్ఞాన శేఖరన్, సమితి ఉపాధ్యక్షుడు కరిడికొండ సుధాకర్ నాయుడు,యువజన సమితి కన్వీనర్ హెచ్. ఎం.జీలాన్, గౌతమేశ్వర ఆలయ కమిటీ సభ్యులు కాలేశ్వర రావు, విక్రమ్, కార్మిక సంఘ నాయకులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నరేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వి.ఆర్.పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పెనుకొండ మండల కమిటీ ఎన్నిక కోసం జిల్లా ఉపాధ్యక్షుడు విజయకుమార్ నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నరేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని భవిష్యనిధి, ఎపిజిఎల్ఐ లోన్లు, సరండర్ లీవ్ మొత్తాలను వెంటనే చెల్లించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముప్పై శాతం మధ్యంతర భృతి చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మండల నూతన కమిటీ : మండల అధ్యక్షుడిగా యస్.విజయ కుమార్, ప్రధాన కార్యదర్శిగా హెచ్.బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.రాజేష్ నాయక్ జాయింట్ సెక్రటరీగా డి.వలీవుల్లా కోశాధికారిగా యస్.షహబాజ్ బాను కార్యదర్శులుగా జి.సి.వెంకటేష్, బి.వర ప్రసాద్, యస్.రాధమ్మ, ఎ.హేమలత, కె.విజయలక్ష్మి ఉపాధ్యక్షులుగా యస్.వెంకటనాయక్,విశ్వనాథ్,యస్.సునీతమ్మ,యస్.సత్యవతి జిల్లా కౌన్సిలర్స్‌గా కాడిశెట్టి శ్రీనివాసులు, సి.నరేష్ కుమార్, యల్.విజయకుమార్ నాయక్, డి.శ్రీనివాసులు కె.హరితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలి

విశాలాంధ్ర-రాప్తాడు: ఏపీలోని నాలుగు గ్రామీణ బ్యాంకులు కలిసి ఒకే గ్రామీణ బ్యాంకుగా ఏర్పడుతున్నందున కడపలోనే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని కొనసాగించేలా చొరవ చూపాలని ఆ బ్యాంకు ఉద్యోగ, అధికార సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే పరిటాల సునీతను కోరారు. కడప ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న ఏపీజీబీ మిగతా గ్రామీణబ్యాంకులతో పోలిస్తే అతి పెద్దది కావడం, గతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలోనే సొంత భవనం కలిగి ఉండడం, దక్షిణ భారత దేశంలో ఏ గ్రామీణ బ్యాంకుకు లేనటువంటి కరెన్సీ చెస్ట్ సౌకర్యం కలిగి ఉందన్నారు. అత్యంత వెనుకబడిన ప్రాంతంలో ఉండడం వలన ప్రతిపాదిత గ్రామీణ బ్యాంకు కడప లోనే కొనసాగించడం అత్యంత ఆవశ్యకమని కోరారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అన్ని కార్యాలయాలు అమరావతిలో కేంద్రీకరించాలని భావిస్తున్న నేపథ్యంలో నూతనంగా ఏర్పడబోతున్న, ఈ గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కూడా, కడప నుండి అమరావతికి తరలిపోతుందన్న ఆందోళన, ఏపీజీబీ సిబ్బందితో పాటు ఈ ప్రాంత ప్రజల్లో కూడా వుందన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ కడపలోనే హెడ్ క్వార్టర్స్ కొనసాగేలా ఖచ్చితంగా సీఎంతో మాట్లాడతానన్నారు. ఏపీజీబీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎస్.రవితేజ, ప్రకాష్ నాయుడు, హన్మంత్ రెడ్డి, ఎంప్లాయిస్ అసోసియేషన్ రంగస్వామి నాగరాజు పాల్గొన్నారు.

వాల్మీకుల అభివృద్ధికి కృషి చేస్తా

విశాలాంధ్ర-నార్పల : మండల పరిధిలోని బండపల్లి గ్రామానికి చెందిన తలారి కుళ్లాయప్ప రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా,వాల్మీకి కార్పొరేషన్ చెర్మన్ గా కప్పట్రాళ్ల బుజ్జమ్మ, విజయవాడలోని బీసీ సంక్షేమ భవనం నందు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యులు, రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు హాజరయ్యారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తలారి కుళ్లాయప్ప మాట్లాడుతూ జిల్లా బిసి వాల్మీకుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీలో ఆనాడు ఎన్టీఆర్ ఇప్పుడు చంద్రబాబు నాయుడు బీసీల అభివృద్ధి కోసం ఎంతో తోడ్పాటు అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమం లో వాల్మీకి డైరెక్టర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రినాగప్ప, పి యల్ లక్ష్మి నారాయణ,గంగాధర్ నాయుడు, నాగభూషణ,శివారెడ్డి, నాగేంద్ర,వెంకటేష్ పాల్గొన్నారు.

గుత్తి కోట క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-యాడికి: పెద్దవడుగురు మండల కేంద్రంలో గాంధీ విగ్రహం కూడలిలో గుత్తికోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో 2025 గుత్తి కోట క్యాలెండర్ ను గుత్తికోట సంరక్షణ సమితి గౌరవ సలహాదారులు ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్, గౌరవ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, చరిత్ర అధ్యాపకులు రమేష్, సమితి నాయకులు సుధాకర్ నాయుడు, నరేంద్ర, బాబా సాహెబ్,లు హాజరయ్యారు.వక్తలు గుత్తి కోట ను పర్యాటక కేంద్రంగా చేయాలని గుత్తి కోట క్యాలెండర్ ను దాదాపుగా 7 సంవత్సరాలనుండి అచ్చు వేయించి ప్రపంచానికి తెలియపరుస్తు ముందుకు వెళ్లుతున్నామని,గుత్తి కోటకు అతి దగ్గరగా ఉన్న పెద్దవడుగూరు మండలం లోని దేవాలయాలు ఈరన్నపల్లి వీరభద్ర స్వామి, కోట కొండ ఆంజనేయ స్వామి, మొలకతాళ్ల అనంతపద్మనాభ స్వామి ఆలయాలు కూడా ప్రాచుర్యము లోకి వస్తాయని తద్వారా ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఉపాధిఅవకాశాలు రావడంతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని గుత్తి కోట సంరక్షణ సమితి ప్రధాన ఉద్దేశ్యంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల, రామాంజనేయులు, రహంతుల్లా, డాక్టర్ వెంకటరెడ్డి, లైబ్రరియన్ పి.వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డి, హుస్సేన్ పీరా, నారాయణ, రంగనాయకులు, సుధాకర్ గౌడ్, నాగేంద్ర, రామాంజినేయులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తహశీల్దారుకు సన్మానం

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం తహసిల్దార్ షేక్షావలి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్పను ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలుపనపల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామీణ రైతుల భూముల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బి.జి హళ్లి దాసప్ప,మాజీ డీలర్ నాగభూషణ మూర్తి.తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయానికి ప్రింటర్ వితరణ

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు బాలకృష్ణ తహసిల్దార్ షేక్షావలికి కార్యాలయం అవసర నిమిత్తం కొత్త ప్రింటర్ ను వితరణ చేశారు ఈ సందర్భంగా కార్యాలయం పని కొరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిదంగా తహసిల్దార్ బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు..

పేకాట రాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న జూదారులను బొమ్మనహాల్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై నబీరసూల్ తెలిపిన వివరాల మేరకు నేమకల్లు గ్రామానికి చెందిన 7 మంది పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో దాడులు నిర్వహించి ఏడుగురు పేకాటరాయళ్లనుఅదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.1950 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. విరి పై కేసు నమోదు చేసి రాయదుర్గం కోర్టుకు హాజరు పరుస్తున్నాట్లు ఎస్సై తెలిపారు.

ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు సరిచేసుకోండి

విశాలాంధ్ర-రాప్తాడు: ఓటరు జాబితాలో బీఎల్ఓలు మార్పులు, చేర్పులు ఉంటే సరిచేసుకోవాలని రాప్తాడు ఓటరు నమోదు సహాయ అధికారి ఏఈఆర్ఓ) పి.విజయకుమారి సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ -2025 తుది ఓటరు జాబితాను సోమవారం బీఎల్ఓలతో కలిసి విడుదల చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈడీటీ సువర్ణ తదితరులు ఉన్నారు.

సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం సోమవారం పోలీసు స్టేషన్ నందు ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ విలువలకు మారుపేరుగా నేటి దినపత్రిక సూర్య అని గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ వై గంగన్న, పోలీసులు రంగారెడ్డి,నగేష్, మల్లికార్జున, రిపోర్టర్ శివప్రసాద్, మర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

రేపు వైద్యకళాశాలకు ప్రసాద్ దేహ

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతిచెందిన నందినేని దేవప్రసాద్ మృతదేహాన్ని వైద్యద్యకాలకు ఇవ్వనున్నారు.ఈమేరకు ప్రెస్ క్లబ్ కమిటీ నిర్ణయించింది.మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ నుండి ప్రసాద్ అంతిమయాత్ర యాత్ర మెడికల్ కళాశాలవరకు సాగుతుంద ని ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు ఆజాద్, సీనియర్ పాత్రికేయులు తలారి రామాంజనేయులు, చల్లా కే నాయుడు, తెలిపారు.

లీలావతి ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు లీలావతి వృద్ధాశ్రమంలో సోమవారం ఓ దాత అన్నదాన కార్యక్రమం నిర్వహించాడు. నంద్యాల జిల్లా, పిఆర్ పల్లి గ్రామానికి చెందిన కరెంటు లక్ష్మీనారాయణ, విజయలక్ష్మి దంపతుల కుమారుడు మనీలు బాబు కార్యక్రమం సందర్భంగా ఈ మంచి కార్యం చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు పరిమి కృష్ణవేణి విక్రం తెలిపారు. అనంతరం వృద్ధులు అందరికీ స్వీట్లు పంచి పెట్టారు.

దోచుకున్న వ్యక్తికే మళ్లీ చికెన్ సరఫరా

విశాలాంధ్ర-పుట్టపర్తి: గతంలో హిందూపురం ప్రాంతంలో అంగన్వాడీ సెంటర్లకు పాలు సరఫరా చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడిన వ్యక్తికే మళ్లీ టెండర్లు కట్టడాన్ని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర తప్పు పట్టారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో టెండర్ దక్కించుకున్న నాగరాజ్ అనే వ్యక్తి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఈ ఘటనకు సంబంధించి సిడిపిఓ సస్పెండ్ అయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మళ్లీ అదే వ్యక్తికి టెండర్లు కట్టబెట్టడం ద్వారా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుందన్నారు. అంగన్వాడి సెంటర్లకు వచ్చే గర్భిణులు ,బాలింతలు, చిన్నపిల్లలు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. తక్షణమే అధికారులు అతని టెండర్ రద్దుచేసి కొత్తవారికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

మాజీ సీఎంకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి సోమవారం బెంగళూరులో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గ ప్రజల తరఫున జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.